క్లుప్తంగా

ఎమ్మెల్యే చొరవతో నిధులు మంజూరు



సిరికొండ: మండలంలోని లొంక రామలింగేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే మార్గంలోగల వాగులపై వంతెనల నిర్మాణానికి రూ.3కోట్ల నిధులను రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మంజూరు చేయించారని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బాకారం రవి పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిధులను ఆర్అండ్‌బీ సీఈ మోహన్‌నాయక్ మంజూరు చేశారని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొనడం సరైన పద్ధతి కాదన్నారు. ఎమ్మెల్యే ప్రత్యేకంగా చొరవ చూపి సిఫారసు చేసి నిధులను మంజూరు చేయించారని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు తప్పుడు ప్రకటనలు చేయడం భావ్యం కాదన్నారు. డీసీసీ కార్యదర్శులు ఎర్రన్న, చందర్‌నాయక్, దేగాం సాయన్న, మల్లేష్‌యాదవ్, భాస్కర్‌రెడ్డి, జలంధర్, దిగంబర్, గంగారెడ్డి, మహేష్‌రెడ్డి, రాజేందర్‌గౌడ్, గోవర్ధన్‌రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ నర్సయ్య, డైరెక్టర్ సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నియామకం



నిజామాబాద్‌రూరల్: నగరంలోని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యాలయంలో గురువారం సత్యవన బైఠక్ నిర్వహించారు. ఈసందర్భంగా మూడవ ఇందూర్ నగర ఉపాధ్యక్షులుగా బాసాల్లా నీకేష్, నగర గోరక్షకుడిగా బడంగి రణదీప్‌కు బాధ్యతలు అప్పగించినట్లు పరిషత్ జిల్లా అధ్యక్షుడు దినేష్ ఠాకూర్ తెలిపారు. అనంతరం వారికి నియామకపత్రం అందజేశారు. జిల్లా ఉపాధ్యక్షులు రెబ్బ ఆనంద్, జిల్లా కార్యదర్శి గాజుల దయానంద్, జిల్లా సహ కార్యదర్శి ధాత్రిక రమేష్, జిల్లా ధర్మచర్య ప్రముఖ్ శేఖర్, జిల్లా సహ సంయోజక్ మహేష్, నగర కార్యదర్శి రామ్ చటర్జి, నగర సంయోజక్ అఖిల్, ఇందూర్ సురేష్, సాయి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సిలబస్ సకాలంలో పూర్తి చేయాలి



రుద్రూర్: సిలబస్‌ను సకాలంలో పూర్తి చేసి, రివిజన్ తరగతులు నిర్వహించాలని జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి (డీఐఈవో) రవికుమార్ సూచించారు. కోటగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం ఆయన సందర్శించారు. విద్యార్థుల ప్రగతి, అధ్యాపకుల బోధన తీరును పరిశీలించారు. అనంతరం డీఐఈవో మాట్లాడుతూ.. వెనకబడ్డ విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేకదృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. మెరుగైన ఫలితాలు సాధనకు సూచనలు చేశారు. ప్రిన్సిపాల్ అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెయూ వీసీకి సన్మానం



తెయూ(డిచ్‌పల్లి)/నిజామాబాద్ రూరల్: తెలంగాణ యూనివర్సిటీ నూతన వీసీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ టీ.యాదగిరిరావును గురువారం నిజామాబాద్ జిల్లా స్పెషల్ బ్రాంచ్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. వీసీకి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జెడ్పీ మాజీ చైర్మన్ దాదాన్నగారి విఠల్‌రావు వీసీని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. వెలమ సంఘ ప్రతినిధులు ప్రొఫసర్ విద్యాసాగర్, బీరెల్లి రమణరావు, శంకర్ ఉన్నారు.

జిల్లా గ్రంథాలయ చైర్మన్‌కు అభినందనలు



నిజామాబాద్ సిటీ: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అంతిరెడ్డి రాజిరెడ్డిని పలువురు కాంగ్రెస్ నాయకులు కలిశారు. జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌లోగల అంతిరెడ్డి రాజారెడ్డి నివాసానికి గురువారం బోధన్ నియోజకవర్గ నాయకులు తరలివచ్చి, ఆయనకు అభినందనలు తెలిపారు. బోధన్ మున్సిపల్ చైర్‌పర్సన్ పద్మ శరత్‌రెడ్డి, కౌన్సిలర్ శరత్‌రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, నాయకులు రవీందర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రమోద్, ప్రభాకర్, సాగర్, అర్షద్ పాషా తదితరులున్నారు.

నగరంలోని సమస్యలను పరిష్కరిస్తాం

- మున్సిపల్ కమిషనర్ మంద మకరందు
- పలు డివిజన్లలో పర్యటన



శివాజీనగర్‌లో స్థానికులతో మాట్లాడుతున్న కమిషనర్ మంద మకరందు

నిజామాబాద్ సిటీ: నగరంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని మున్సిపల్ కమిషనర్ మంద మకరందు అన్నారు. నిజామాబాద్ బల్దియా కమిషనర్ మంద మకరందు గురువారం పలు డివిజన్లలో పర్యటించారు. ఆయా కాలనీల్లో తిరిగా సమస్యలను తెలుసుకున్నారు. కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్‌కు తెలిపారు. 35వ డివిజన్‌లో నాందేవ్‌వాడ, హమాలీవాడిల్లో పర్యటించగా, వై జంక్షన్ వద్ద వర్షపునీరు నిలిచి ఇబ్బందిగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు. త్వరలోనే కల్వర్టు నిర్మించి సమస్యను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. 50వ డివిజన్ పరిధిలోని శివాజీనగర్ కాలనీలో సమస్యలను స్థానిక కార్పొరేటర్ బట్టు రాము కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. అంతర్గత రోడ్ల మరమ్మతులతోపాటు కమ్యూనిటీ హాల్‌కు మరమ్మతుల కోసం నిధులు కేటాయించాలని కోరారు. కార్పొరేటర్లు బట్టు రాము, మున్సిపల్ అధికారులు డీఈ సుదర్శన్ రెడ్డి, ఏఈలు పావని, భూమేశ్వర్, ఇనాయక్ కరీం, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు, జవాన్లు తదితరులు ఉన్నారు.

ఎల్ఆర్ఎస్ సర్వే పరిశీలన

బల్దియా పరిధిలో దాదాపు 30 వేలకు పైగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు చేసుకున్నారు. ఈ దరఖాస్తులను బల్దియా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. టౌన్‌ప్లానింగ్ అధికారులు, ఇతర సిబ్బందితో కలిసి టీంలుగా ఏర్పడి పలు డివిజన్లలో గూగుల్ మ్యాప్‌ఆధారంగా పరిశీలిస్తున్నారు. 24వ డివిజన్ పరిధిలోని గాయత్రినగర్, సాయనగర్ కాలనీల్లో జరుగుతున్న సర్వే తీరును కమిషనర్ మకరందు అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువులోగా సర్వే పూర్తిచేయాలని సూచించారు.



అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్

సభ్యత్వ లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేయాలి





సిరికొండలో మాట్లాడుతున్న దినేష్ కులాచారి.. పార్టీ సభ్యత్వాలు చేయిస్తున్న బీజేపీ నాయకులు

సిరికొండ: బూతుల వారీగా ఇచ్చిన సభ్యత్వ లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి తెలిపారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో గురువారం ఆయన పార్టీ సభ్యత్వ నమోదుపై సమీక్ష నిర్వహించారు. దినేష్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ద్వారా గ్రామాల్లో అమలవుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తు సభ్యత్వం చేయించాలని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు విజయం సాధించేలా స్థానిక సమస్యలపై నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. నాయకులు రాజేశ్వర్‌రెడ్డి, రుమాండ్ల శ్రీనివాస్, నక్క రాజేశ్వర్, రామస్వామి, కర్క గంగారెడ్డి, గోవింద్, లింబాగౌడ్, సాయాగౌడ్, శంకర్, సంజీవ్, బాబురావు, శ్రావణ్‌రెడ్డి, గంగాధర్, సుమన్, అజయ్, మహిపాల్, మధు ఉన్నారు.

గ్రామాల్లో బీజేపీ సభ్యత్వ నమోదు

సిరికొండ మండలంలోని తూంపల్లి, గడ్కోల్, న్యావనంది తదితర గ్రామాల్లో బీజేపీ సభ్యత్వ నమోదును పార్టీ శ్రేణులు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. మహేందర్, శంకర్, సతీష్, రాజేందర్, వొడ్డెం భాస్కర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలోని నాందేవ్‌వాడలోగల సీపీఎం పార్టీ కార్యాలయంలో గురువారం పార్టీ జిల్లా మహాసభల వాల్ పోస్టర్లను జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు ఆవిష్కరించారు. ఈసందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ.. ఈనెల 26, 27 తేదీల్లో రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో రెండు రోజుల పాటు జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 26న ఉదయం ధర్నాచౌక్ నుంచి రైల్వేస్టేషన్ మీదగా రాజీవ్ గాంధీ ఆడిటోరియం వరకు ర్యాలీ తర్వాత సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. సభలకు నాయకులు వీరయ్య, జ్యోతి, పాలడుగు భాస్కర్, రమ హాజరవుతారని తెలిపారు. సమావేశంలో పెద్ది వెంకట్రాములు, నూర్జహాన్, వెంకటేష్, శంకర్ గౌడ్, రాకేష్ పాల్గొన్నారు.

రక్తదానం సామాజిక బాధ్యత





నగరంలోని పరేడ్‌గ్రౌండ్‌లో రక్తదానం చేస్తున్న పోలీసు సిబ్బంది .. డిచ్‌పల్లిలోని బెటాలియన్‌లో..

ఖలీల్‌వాడి: రక్తదానం చేయడం సామాజిక బాధ్యత అని అదనపు డీసీపీ కోటేశ్వర్ రావు అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా గురువారం నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అదనపు డీసీపీ (అడ్మిన్) కోటేశ్వర రావు హాజరై, మాట్లాడారు. సిబ్బంది చేసే రక్తదానం అత్యవసర సమయాల్లో ఇతరులకు ప్రాణదానం అవుతుందన్నారు. ప్రతీ ఒక్కరు సామాజిక సేవలో భాగంగా రక్తదానం చేయాలన్నారు. శిబిరంలో 49మంది పోలీస్ సిబ్బంది రక్తదానం చేశారు. ఆర్మ్‌డ్ రిజర్వు ఏసీపీ నాగయ్య, ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, పోలీస్ యూనిట్ ఆఫీసర్ డాక్టర్ సరళ, రిజర్వు సీఐ సతీష్ కుమార్, శ్రీనివాస్, జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ రాజేష్, కర్ప రవీందర్ (ట్రెజరర్), హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మేనేజర్లు రమాకాంత్, వెంకటసుబ్బయ్య, పోలీస్ హాస్పిటల్ సిబ్బంది దేవగౌడ్, స్పెషల్ పార్టీ సిబ్బంది ఉన్నారు.

డిచ్‌పల్లి ఏడో బెటాలియన్‌లో..

డిచ్‌పల్లి: మండలంలోని రాష్ట్ర ప్రత్యేక పోలీస్ 7వ బెటాలియన్‌లో గురువారం కమాండెంట్ ఎంఐ సురేష్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి సహకారంతో బెటాలియన్ యూనిట్ హాస్పిటల్‌లో రక్తదాన శిబిరం నిర్వహించినట్లు కమాండెంట్ తెలిపారు. బెటాలియన్ అధికారులు, సిబ్బంది సుమారు 20 మంది రక్తదానం చేశారు. మెడికల్ ఆఫీసర్ అనుపమ, ఆర్ఐలు వెంకటేశ్వర్లు, శ్యాంరావు, వసంత్‌రావు, ఆర్ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సిరికొండ మండలంలో ..

సిరికొండ మండలంలో..

సిరికొండ: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో తూంపల్లి గ్రామానికి చెందిన హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొని రక్తదానం చేశారు. ధర్పల్లి సీఐ భిక్షపతి, ఎస్సై ఎల్ రామ్, ఫౌండేషన్ అధ్యక్షుడు అయినాల శ్రీకాంత్, వైస్ చైర్మన్ రాజేందర్, సభ్యులు కోటేశ్వర్, నరేందర్, దర్శన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సానిటరీ ఇన్‌స్పెక్టర్ డిప్యుటేషన్ రద్దు



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పారిశుధ్య విభాగం సానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించే నటరాజ్‌గౌడ్‌ను తిరిగి మాతృసంస్థ (డీఎంహెచ్‌వో)కు పంపారు. మున్సిపల్ కమిషనర్ మకరందు ఇటీవల ఆయన డిప్యుటేషన్‌ను రద్దు చేశారు. దీంతో ఆయన డీఎంహెచ్‌వో కార్యాలయంలో హెల్త్ సూపర్‌వైజర్‌గా జాయిన్ అయ్యారు. నటరాజ్‌గౌడ్ డీఎంహెచ్‌వో కార్యాలయం నుంచి డిప్యుటేషన్‌పై మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. గత 15 సంవత్సరాలుగా పలు జోన్‌లలో సానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించారు. పారిశుధ్య విభాగంలో డీఎంహెచ్‌వో పోస్టు చాలా కాలంగా ఖాళీ ఉంది. నటరాజ్ గౌడ్ సీనియర్ కావడంతో ఆయనకే ఇన్‌చార్జి సూపర్‌వైజర్‌గా బాధ్యతలు అప్పగిస్తారన్న చర్చ జరిగింది. కానీ చివరకు ఆయనను మాతృసంస్థకు తిప్పి పంపడం చర్చనీయాంశంగా మారింది.

మండల పరిషత్ తనిఖీ

మోర్తాడ్: భీమ్‌గల్ మండల పరిషత్ కార్యాలయాన్ని గురువారం జిల్లా పరిషత్ సీఈవో ఉషా తనిఖీ చేశారు. బాబాపూర్‌లోని పల్లె ప్రకృతి వనంను పరిశీలించారు. అనంతరం లింబాద్రిగుట్ట శ్రీలక్ష్మి నర్సింహాస్వామిని దర్శించుకున్నారు. ఎంపీడీవో సంతోష్‌కుమార్, ఏపీవో నర్సయ్య పాల్గొన్నారు.

ఎక్కడ చూసినా దుర్గంధమే

- మల్లారంలో అధ్వానంగా డ్రెయినేజీలు
- పట్టించుకోని ప్రత్యేక అధికారులు



మల్లారం (ఎం) గ్రామంలో అధ్వానంగా ఉన్న మురుగుకాలువలు

నిజామాబాద్ రూరల్: మండలంలోని మల్లారం గ్రామంలో డ్రెయినేజీలు అధ్వానంగా మారాయి. గ్రామంలోని పలు ప్రాంతాల్లో మురుగునీరు పారకం నిలిచిపోవడంతోపాటు, వ్యర్థాలు పేరుకుపోవడంతో పరిసరాల్లో దుర్గంధం వెదజల్లుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతోపాటు దోమల విజృంభణతో తాము అనారోగ్యానికి గురవుతున్నామని ప్రజలు పేర్కొంటున్నారు.

ఇదీ పరిస్థితి..

మండలంలోని మల్లారం (ఎం) గ్రామంలో ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు లేక అనేక ఇబ్బందుపాలవుతున్నారు. గ్రామంలోని డ్రెయినేజీలు మట్టితో ఉండడంతో మురుగునీరు వాటి గుండానే ప్రవహిస్తుంది. పలుచోట్ల మురుగు నీరు రోడ్డుపై పారుతోంది. అంతేకాకుండా డ్రెయినేజీలను పారిశుధ్య సిబ్బంది శుభ్రం చేయకపోవడంతో దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయి. ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన జరుగుతున్న నేపథ్యంలో గ్రామంలో పారిశుధ్యంపై పట్టింపు కరువైందని గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలోని డ్రెయినేజీలను శుభ్రం చేయించి, సీసీ డ్రెయినేజీలను నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

డ్రెయినేజీలు నిర్మించాలి

మా గ్రామంలో చాలా చోట్ల ఇప్పటికీ మట్టితో కూడుకున్న డ్రెయినేజీలు ఉన్నాయి. అపరిశుభ్రంగా ఉండడంతో దోమలు ఆవాసాలుగా మారుతున్నాయి. అధికారులు వెంటనే స్పందించి గ్రామంలోని అపరిశుభ్రత డ్రెయినేజీలను శుభ్రం చేయించాలి. నూతన సీసీ డ్రెయినేజీలు నిర్మించాలి.

–సాయిలు, మల్లారం(ఎం)

సంక్షిప్తం

అభ్యంతరాలను తెలియజేయాలి

మోపాల్: రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి కలిగిన పార్టీలు అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలు, అభ్యంతరాలను ఈనెల 29న కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ కమిషన్‌కు తెలియజేయాలని ఎంపీడీవో రాములు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10నుంచి సాయంత్రం 4 గంటల వరకు అభ్యంతరాలను వ్యక్తిగతంగా తెలియజేవచ్చని పేర్కొన్నారు. సమర్పణలు, అభ్యర్థనలు కమిషన్ చైర్మన్, సభ్య కార్యదర్శి పేరుతో కమిషన్ ప్రత్యేకాధికారికి సమర్పించవచ్చన్నారు. లేకుంటే నవంబర్ 13న సాయంత్రం 5గంటల్లోపు చేరుకునేలా రిజిస్టర్ పోస్ట్ చేయాలని సూచించారు.

ఇందల్‌వాయి తరలివెళ్లిన బీఆర్ఎస్ నేతలు



సిరికొండ: మండలానికి చెందిన బీఆర్ఎస్ శ్రేణులు గురువారం ఇందల్‌వాయికి తరలివెళ్లారు. ఆదిలాబాద్ వెళ్తున్న కేటీఆర్‌కు ఇందల్వాయి టోల్‌గేట్ వద్ద వారు ఘన స్వాగతం పలికారు. పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, బాజిరెడ్డి రమాకాంత్, భూషణ్ రెడ్డి, నర్సారెడ్డి, అబ్బాస్, మహేందర్, రంజిత్, గంగారెడ్డి, గంగాధర్, జగన్, రంజిత్ ఉన్నారు.

కమ్యూనిటీ హాల్‌కు భూమిపూజ



నిజామాబాద్ రూరల్: మండలంలోని గాంధీనగర్ గ్రామంలో ఎంపీ ధర్మపురి అర్వింద్ రూ.3లక్షల స్పెషల్ ఫండ్ మంజూరు చేశారు. దీంతో గ్రామస్తులు గురువారం కమ్యూనిటీ కమిటీహాల్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. మల్లారం ఉపసర్పంచ్ చీకొటి రవి, పీఏసీఎస్ డైరెక్టర్ అన్నంగోపి, కిసాన్ మోర్చా నాయకులు బొల్లం నడిపి గంగాధర్, పీఏసీఎస్ డైరెక్టర్ వల్లపు రాజు, హనుమయ్య, జల్సా రాజు పాల్గొన్నారు.

రుద్రూర్ బంద్ విజయవంతం



రుద్రూర్: హిందూ ఆలయాలపై జరుగుతున్న దాడులకు నిరసనగా రుద్రూర్ మండల కేంద్రంలో గురువారం హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ విజయవంతమైంది. మండల కేంద్రంలోని వ్యాపార, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా మూసివేశారు. ప్రధాన వీధుల్లో హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అంగడి బజార్ శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో పూజలు నిర్వహించారు. తహసీల్ కార్యాలయానికి ర్యాలీగా వచ్చి తహసీల్దార్ తారాబాయికి వినతిపత్రం అందచేశారు. హిందూ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ఆలయాలపై దాడులు, హిందూ దేవతామూర్తుల విగ్రహాల ధ్వంసం హేయమైన చర్య అని అన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ఈ ఘటనలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు పార్వతి మురళి, ప్రశాంత్‌గౌడ్, రామరాజు, గజేందర్, సాయిబాబా, భూమయ్య, శ్రీకాంత్, హరికృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలను ఆదుకోవాలి

ఎడపల్లి(బోధన్): తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతులను ఆదుకోవాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మల గంగాధర్ కోరారు. ఈమేరకు గురువారం సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ ధన్వాల్‌కు వినతిపత్రం అందజేశారు.

మంచిప్ప జీపీ సెక్రెటరీగా నవీన్

మోపాల్: మండలంలోని మంచిప్ప గ్రామపంచాయతీ కార్యదర్శిగా సిర్‌పూర్ పంచాయతీ సెక్రెటరీ నవీన్‌కుమార్‌కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఎంపీడీవో రాములు నాయక్ గురువారం ఉత్తర్వులిచ్చారు. మంచిప్ప గ్రామ కార్యదర్శి శ్యామ్‌కుమార్ రెండు నెలల సెలవులో వెళ్లిన విషయం తెలిసిందే. ఈక్రమంలో ఆయనకు బాధ్యతలు అప్పగించినట్లు అధికారులు తెలిపారు.

మెడికవర్‌లో అరుదైన శస్త్రచికిత్స



నిజామాబాద్‌నాగారం: జిల్లా కేంద్రంలోని మెడికవర్ ఆస్పత్రిలో ఓ మహిళకు ల్యాప్రోస్కోపి ద్వారా అరుదైన శస్త్ర చికిత్స చేశారు. ఎలాంటి కోతలు లేకుండా యువతికి కుడి వైపు కిడ్నిని తొలగించారు. ఎల్లమ్మ గుట్టలోని మెడికవర్ ఆస్పత్రిలో ప్రముఖ యూరాజిలిస్టు, ఎండ్రాలజిస్టు, లేజర్ సర్జన్ వైద్యులు సతీష్ గురువారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నగరానికి చెందిన వివాహిత యాస్మిన్ బేగం అనారోగ్యానికి గురికాగా, వైద్య పరీక్షల్లో ఆమెకు కుడి వైపు కిడ్ని పనితీరు బాగాలేదని తేలిందన్నారు. దీంతో సదరు వివాహితకు ల్యాప్రోస్కోపి ద్వారా పనితీరు బాగాలేని కుడి వైపు కిడ్నిని తొలగించామన్నారు. బాగాలేని కిడ్నిని ఓపెన్ సర్జరీ ద్వారా తొలగిస్తారన్నారు. కానీ ల్యాప్రోస్కోపి ద్వారా పేషెంట్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కి హోల్ సర్జరీ ద్వారా కిడ్నిని తొలగించడం జరుగుతుందన్నారు. ల్యాప్రోస్కోపి ద్వారా కిడ్నిని తొలగించడం నిజామాబాద్ జిల్లాలో మొదటిసారి అని వైద్యులు తెలిపారు. ప్రస్తుతం వివాహిత ఆరోగ్యంగా ఉందన్నారు. ఒక కిడ్నితో కూడా మనిషి ఆరోగ్యంగా ఉండవచ్చని, కానీ ఆహార సూత్రలతో పాటు జీవనశైలిలో చిన్నపాటి మార్పులతో ఆరోగ్యంగా జీవించవచ్చన్నారు. ఆస్పత్రి సిబ్బంది వను, స్వామి, యాజ్ఞ, వినయ్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ సభకు తరలిరావాలి

రుద్రూర్: కామారెడ్డిలో ఈ నెల 28న జరిగే ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా మహాసభకు అధిక సంఖ్యలో తరలిరావాలని బాన్సువాడ సెగ్మెంట్ ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి సోంపూర్ పోచిరాం పిలుపునిచ్చారు. పోతంగల్ మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన ఎమ్మార్పీస్ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు వీరయ్య, గణేష్, లాలు, సంగయ్య, గంగారాం, హరిదాస్ తదితరులు పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	81,200	వెండి(కిలో)	1,02,500
22 క్యారెట్స్	74,925		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	32	50	గాజరుగడ్డ	50	80
బెండకాయ	35	50	పచ్చిమిర్చి	60	90
బీరకాయ	40	70	దోసకాయ	30	50
దొండకాయ	25	50	ఆలుగడ్డ	30	50
జిల్లేసుకాయ	80	120	గోబిగడ్డ	30	50
కాకరకాయ	40	80	గోబిపువ్వు	60	90
వంకాయ	40	60	బీట్‌రూట్	35	60
పాలకూర	50	80	కరివేపాకు	40	70
మెంతికూర	60	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	50	80	గోరుచిక్కుడు	50	80
పుదీనా	60	90	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	లగ్గం(తెలుగు)-10.40,4.40 విశ్వం(తెలుగు)-1.30 7.30 వేట్టయన్(తెలుగు)-10.40
స్క్రీన్-2	వెనమ్-ది (తెలుగు-3డీ)-11.00, 1.45,7.35 వెనమ్-ది(ఇంగ్లీష్-3డీ)-4.35, 10.35
స్క్రీన్-3	వేట్టయన్ - 1.35 పొట్టెల్(తెలుగు)-4.40,10.40 దేవర-పార్ట్-1(తెలుగు)-7.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	వెనమ్ ది లాస్ట్ డ్యాన్స్ (3డీ తెలుగు)-11.25,2.00 వెనమ్ ది లాస్ట్ డ్యాన్స్ (3డీ ఇంగ్లీష్)-4.35,7.10,9.45
స్క్రీన్-2	నరుడి బ్రతుకు నటన (తెలుగు)-1.05 దేవర(పార్ట్-1)- తెలుగు=4.00 జనక అయితే గనక(తెలుగు)-7.35 విశ్వం(తెలుగు)-10.35
స్క్రీన్-3	జనక అయితే గనక (తెలుగు)- 1.20 7.30 పొట్టేల్(తెలుగు)-4.20 10.25
స్క్రీన్-4	ఎంత పనిచేస్తివ్ చంటి -11.00 లగ్గం(తెలుగు)-1.55 7.50 సముద్రుడు(తెలుగు)-4.45 వేట్టయన్(తెలుగు)-10.40
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	పొట్టెల్ (తెలుగు)
నటరాజ్	విశ్వం (తెలుగు)
విజయ్	వెనమ్ (తెలుగు)